(నిర్గమా 12:3) ఇది యేసుకు సాదృశ్యము. యేసు తనకు తానుగా శిలువపై బలిఅయ్యాడు. దేవుని ఉగ్రత నుండి నిన్ను తప్పించాలని నీ పాపాలు నిమిత్తం, నీ శిక్షనిమిత్తం అయనే నీ కోసం మరణించాడు, సమాదిలో వుంచబడ్డాడు. 3వ దినమున మరణం నుండి తిరిగి లేచాడు. యిలా చేయుట ద్వారా దేవుని నీ పాప పరిహారాన్ని యేసు భరించాడు. అని తీర్పు చెప్పాడు. శిలువమీద యేసు సమాప్తమాయెను అని అన్నాడు.( యోహాను 19:30)

యేసు ఏమైతే చేసాడో దానిని బట్టి దేవుని చట్ట ప్రకారంగా నీవు నిర్దోషివి అని ప్రకటించాడు. నీ మీద యిక చట్టానికి శిక్షించే హక్కు లేదు. ఈ విధంగా మాత్రమే తన నియమమును త్రోసిపుచ్చకుండా దోషిఅయిన పాపిని క్షమించినట్లుగా న్యాయవంతుడైన దేవుని గూర్చి తెలుస్తుంది. ఏ వ్యక్తికి యిది సాధ్యం కాదు. క్షమాపణ పొందుటకు అర్హులు కారు. కాని దేవుడు ఈ బహుమానాన్ని తన కృప ద్వారా యిస్తున్నాడు. ( ఎఫేసీ 2:8). నీ కార్యాలు కాని, మత పరమైన కార్యాలు గాని, ఈ క్షమాపణను అందించలేవు. కేవలం దేవుడు మాత్రమే లోకాన్ని ప్రేమించి మారు మనస్సు పొంది యేసు నందు నమ్మకం వుంచిన వారందరిని రక్షించాలని నిర్ణయించు కున్నాడు. దువుడు ప్రతి ఒక్కరు మారు మనస్సు పొందాలని ( అపో.17:30) మరియు సువార్తను నమ్మమని అజ్ఞాపిస్తున్నాడు. (మార్కు 1:15).

నమ్ముట అంటే సత్యం అని నమ్ముకంటే ఎక్కువ. నమ్మిన ప్రకారం జరిగించాలి. రక్షించబడాలి అంటే యేసునందు విశ్వాసం వుంచాలి తప్ప నీ మంచి కార్యాలు మీద కాదు. ఒక దినము రాబోతుంది. ఆ దినమున తీర్పు వుంటుంది. ఆ తీర్పులో ప్రతి వారి రహస్యములు బయట పడతాడు. అప్పుడు తిరస్కరించబడిన వారందరూ నరకంలో త్రోసివేయబడతారు. ( 1వ కొరింది 4:5). మరియు దేవుడు ప్రతి వారి క్రియలు చొప్పున ప్రతిఫలం యిచ్చును. (యిర్మియా 17:10) 2వ కొరింది 5:10).

నీ ఆలోచనలన్ని ఒక సంవత్సరం పాటు రికార్డు చేయండి. తరువాత స్నేహితులకు కుటుంబానిని చూపితే ఏం జరుగుతుంది. ఎంత సిగ్గుగా నాకు వుంటుందో కదా ? యింతే కాదు, నీ క్రియలు గురించి యింకా ఎక్కువగా తీర్పు దినమున దేవుని యందు తలవంచవలసి వుంటుంది. నీ పాపాలు కప్పుకోవాలి, ఆ కప్పుకోవడం కేవలం మారు మనస్సు ద్వారాను యేసు క్రీస్తు నందలి విశ్వాసం మూలంగానే సాధ్యం. రక్షణ, రక్షించబడాలంటే ఆదేశం క్రింద మరియేనామము లేదు. యేసు నామము మాత్రమే. ( అపో. 4:12). యేసు క్రీస్తు ఒక ప్రవక్తే కాదు. అయన యిలా అన్నాడు. నన్ను చూసిన వాడు తండ్రిని చూసినట్లే. ( యోహాను 14:9) నేను నా తండ్రియు యేకమై యున్నాము. ( యోహాను 10:30) నేనే మార్గమును, సత్యమును, జీవమును, నా ద్వారానే తప్ప ఎవ్వరునూ తండ్రి యొద్దకు రాలేరు. ( యోహాను 14:6) యేసు క్రీస్తు ద్వారా మాత్రమే తండ్రిని చేరగలము. అయనే పాపములను క్షమించువాడు. (మత్తయి 7: 13-14).

దేవునియొక్క ఉగ్రత నుండి కేవలం కృపవలన మాత్రమే రక్షించబడగలం. యేసు క్రీస్తు నందలి విశ్వాసం మూలంగా మాత్రమే. కనుక నీవు మారు మనస్సు పొందాలి. నీ పాప జీవితమును ఒప్పుకొని, యేసువైపుకు నడువుము. దేవునియొద్ద నీవు పాపివని ఒప్పుకొనుము. చేసిన పాపాలను బట్టి చింతించి నీ పాపములు నిమిత్తము క్రీస్తు నీ కొరకు మరణించాడని నమ్ము. నీ పశ్చాత్యాపము నిజమైనది అయితే దేవుడు నీలో పనిచేస్తే అది జీవితాంతము పనిచేస్తుంది. అప్పుడు పరిశుద్ధాత్ముడు వచ్చి నీకు ఒక నూతన జీవితాన్ని ప్రసాదిస్తాడు. అప్పటి నుండి పాపానికి దాసుడవుగా వుండవు. మంచి ఫలాలను ఫలిస్తావు. (మత్తయి 3:8)

ఇదే అనుకూలమైన సమయం. మారు మనస్సు పొంది క్రీస్తు నందు యిప్పడే విశ్వాసం వుంచు. ఆలస్యం చేయకు. ఎందుకంటే సమయం లేదు. నమ్మినట్లు అయితే యిప్పడే యేసును అడుగు. నీ హృదయం దేవునికి అర్పించు. యేసును విశ్వసించి మీరు మారు మనస్సు పొందావని అజ్ఞాపిస్తుంది. లేక బైబిల్‌ను పొందుకొని బాగుగా చదువు. బైబిల్ చెపుతున్నట్లుగా అనుసరించు. యింకా ఒక మంచి మందిరానికి వెళ్లి దేవుని గూర్చి తెలుసుకో. బాప్తిస్మము తీసుకొని మంచి సాక్షిగా నిలబడి క్రీస్తులో నూతన జీవితం సాగించు. (అపో. 2:38).

# ఒక వ్యక్తి మరణించినప్పుడు ఏమి జరుగుతుంది ?



# ఒక వ్యక్తి మరణించినప్పుడు ఏమి జరుగుతుంది ?

అనేకమంది ప్రజలు మంచి వ్యక్తులు పరలోకమునకును (స్వర్గం) మరియు చెడ్డ వ్యక్తులు నరకమునకు (పాతాళం) వెళ్ళుదురని నమ్ముతారు. అయితే నీవు మంచి చేసినావని నీకు ఎలా తెలుస్తుంది ?

ఒక వ్యక్తి దొంగ తనం చేసి ప్రజలను చంపేవాడు. అతడు జడ్జిముందు నిలబడినప్పుడు దానికి ప్రత్యక్ష సాక్షులు వున్నారు. జడ్జి యీ వ్యక్తి వైపు తిరిగి అయ్యా నీవు నేరస్థుడవు అని తెలుపుటకు యిక్కడ సాక్ష్యాలు వున్నాయి. నేను తుది తీర్పు యివ్వక మునుపు నీకేమైనా చెప్పుకోవలసినది వున్నదా ? నేరస్థుడు జవాబు యిస్తున్నాడు. మీరు మంచి జడ్జి అని నాకు నమ్మకం వుంది. దొంగ తనం చేసినందుకు, హత్యలు చేసినందుకు, నేను చాలా చింతిస్తున్నాను. కాబట్టి నేను మరల మరల వాటిని చేయకూడదని భావిస్తూ తీర్మాణం తీసుకున్నాను. నన్ను విడిచిపెట్టండి. నేను మీ యింటికి వచ్చి మీ యిల్లును శుభ్రం చేస్తాను. జడ్జి మంచివాడు అయితే దీనికి ఒప్పుకుంటాడా ? ఒకవేళ జడ్జి న్యాయవంతుడు అయితే అతడు చట్టానికి కట్టుబడి వుండాలి. జడ్జి ఏమని చెప్పాలంటే నేను మంచి జడ్జిని, నీవు పాశ్చాత్యాపము పడడం సరియైతే, చేసినవి తప్పుగా భావించి వాటిని మరల చేయకు. ఏది ఏమైనా నేను మంచి జడ్జిని కాబట్టి నేను చట్టానికి, న్యాయానికి, కట్టుబడి వుండాలి. నీవు ఒక హంతకుడవి. చట్టము నీకు మరణ శిక్ష విధిస్తుంది. కనుక జడ్జి చట్టాన్ని వ్యతిరేకించిన వ్యక్తిని శిక్షించాలి.

ఇప్పుడు మనం అనేక సంవత్సరాలు పైబడి వున్న నియమమును చూద్దాము ! అవి 10 ఆజ్ఞలు ( నిర్గమ 20 ) ఇవి మోషేకు యెహోవా దేవుడు యిచ్చిన ఆజ్ఞలు. ఈ క్రింది 3 ఆజ్ఞలను ఆధారం చేసుకొని నీవు మంచి వ్యక్తివో కాదో చూద్దాం.

6వ ఆజ్ఞ శెలవిచ్చు చున్నది ఏమనగా, 1. నీవు నరహత్య చేయకూడదు. ( నిర్గమ 20:13) బహుశా నీవు ఎవరిని హత్య చేసి వుండవు. కాని యేసు క్రీస్తు చెప్పినది ఏమనగా, కారణం లేకుండా నీ సహోదరుని ద్రోహి అనిన నీవు హంతకుడవు అనిపించుకొందువు. (మత్తయి 5:22) నీ సహోదరుని శపించిన లేదా క్షమించుటకు యిష్టపడకుండినా నీవు తీర్పులోనికి వచ్చెదవు. అని యేసు చెప్పెను. నీవు ఎప్పుడైన ఎవరినైనా ద్వేషించితివా , ఎవరినైనా క్షమించకుండా వున్నావా ? లేదా వారిని శపించావా ? అలాగైతే దేవుడు నిన్ను నీ ఆత్మలో హంతకునిగా చూస్తున్నాడు. అని బైబిలు చెపుతుంది. ( 1 యెహాను 4:20)

7వ ఆజ్ఞ శెలవిచ్చు చున్నది ఏమనగా, నీవు వ్యభిచరించకూడదు ( నిర్గమ 20:14) చాలా మంది తన భాగస్వామి యెడల నమ్మకంగా వుంటారు. ఏది ఏమైనా యేసు ప్రభువు వారు ఏమంటున్నారంటే " ఒక మనుష్యుడు ఒక స్త్రీని మోహపు చూపుతో చేసినట్లయితే అతడు తన హృదయములో వ్యభిచరించనట్లే. " (మత్తయి 5:28). నీవు ఎప్పుడైనా ఎవరినైనా మోహపు దృష్టితో చూసావా ? నీ భాగస్వామి పట్ల ఎవరైనా దుష్టకోరికలు కలిగివుంటే నీవు ఎట్లు స్పందిస్తావు. అతడిని నీవు నమ్మక ద్రోహిగా పిలుస్తావు, అవమానం చెందుతావు. దేవుడు కూడా ఒక వ్యక్తి పట్ల యిదే బావం కలిగి వుంటాడు. దీనిని నీవు చేసియున్నట్లు అయితే దేవుడు నిన్ను హృదయములో వ్యభిచరించిన వానిగా చూస్తాడు. బైబిల్ ప్రకారం హృదయంలో వ్యభిచరించుట అనేవి జాతర్వం మరియు మోహపు ఆలోచనలు అని చెపుతుంది. ( 1 తిమోతి 1:10) వ్యభిచారులను మరియు జారులను దేవుడు శిక్షించెను. యిలాంటి వరాఉ పరలోకములో ప్రవేశించలేరు అని బైబిలు చెపుతుంది. ( 1 కొరింది 6:9).

9వ ఆజ్ఞ శెలవిచ్చు చున్నది ఏమనగా, " నీవు అబద్ధములు ఆడరాదు " నిర్గమ (20:16) నీవు ఎప్పుడైనా అబద్ధములు ఆడినావా ? ఎవరైనా అబద్ధములు ఆడితే నీవు వారిని ఏమని పిలుస్తావు అబద్ధికులు అని కదా ! చిన్న అబద్ధమైనా, దేవుడు వారిని అబద్ధికుడుగా చూస్తాడు. అబద్ధములు ఆడిన నాలుక ఆయనకు హేయమైనదని చెపుతుంది. ( సామెతలు 6:17). నీవు నీ బిడ్డ దగ్గర అబద్ధము ఆడినట్లు అయితే దాని ప్రతిఫలం ఏమిటి? బహుశా నీ బిడ్డలు నిన్ను నమ్మక పోవచ్చు. నీ భర్త తోను, భార్యతోనో అబద్ధం చెప్పినట్లు అయితే ఏమౌతుంది. అది సీరియస్ విషయము అయితే విడాకులకు దారితీయవచ్చును. నీ యజమానుని దగ్గర అబద్ధం ఆడినట్లు అయితే పనిలోనుండి తొలగించవచ్చునేమో ? ప్రభుత్వానికి వ్యతిరేకంగా అబద్ధం ఆడితే చెప్పనక్కరలేదు. జైలుపాలు అవుతావు. పరిశుద్ధుడు, సర్వశక్తుడు అయిన దేవుడికి వ్యతిరేకంగా అబద్ధం ఆడితే ! " అబద్ధికులు అందరూ మండుచున్న అగ్నిగుండంలో పడద్రోయపడతారు " అని బైబిలు చెపుతుంది. ( ప్రకటన 21:8).

బైబిలు ఏమంటుందంటే ? " ఈ ఆజ్ఞలలో ఏ ఒక్కటి ఉల్లంఘించినా అన్నింటికి ఉల్లంఘించినా దోషిగా తీర్చబడతారు. ", ( యాకోబు 2:10) అందరనూ పాపం చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారని (రోమా 3:23) లో బైబిల్ చెపుతుంది దేవుడు నిన్ను మంచి వ్యక్తిగా చూడడు గాని ఆయన యొక్క కొలతలతో లేదా నియమాలతో నిన్ను చూస్తాడు. ఒక అబద్ధికుడు అయిన, హంతకుడు అయిన, వ్యభిచారుడు అయిన వ్యక్తిని దేవుడు ఎలా భరిస్తాడు. అటువంటి వ్యక్తి పరలోకం ( మోక్షం) లోకి వెళ్ళాడా ? కాలం పాపిని క్షమిస్తుంది ? ఒక వ్యక్తి 30 సం॥లు క్రితం హత్య చేస్తే అతడు యిప్పటికీ హంతకుడే.

నీ మంచి తనంను ఆదారం చేసుకొని నీ గమ్యము వుండదు. నీవు చేసిన తప్పును చింతపడుతున్నా, ధర్మశాస్త్రం మాత్రం (చట్టం) మరణాన్ని శాసిస్తుంది. దేవుని అతి పరిశుద్ధతకు వ్యతిరేకమైనది నీ పాపం. దీనికి ఏకైక శిక్ష నరకంలో నిరంతరం జీవించడం. బైబిల్ నరకాన్ని మండుచున్న అగ్ని, చీకటి మరియు ఏడ్పు వుండే స్థలమని తెలియజేస్తుంది. నీవు చేసిన పాపమునకు పరిహారంగా దేవుడు ఉగ్రత నొందుతావు. ఫలితంగా శాశ్వితంగా నరకంలో వుండాలి. అటువంటి దానికి ఎవ్వరునూ ఏ విధముగానైననూ సహాయ పడలేడు. (కీర్తన 49:7-9).

ఒక వ్యక్తి బ్యాంక్‌ను దోచేసాడు. అటు తరువాత పట్టుబడి కోర్టులో నిలబడ్డాడు. న్యాయవాది అతనితో యిలా అన్నాడు. నీవు నేరస్తుడవు అయితే నీవుఒక లక్ష రూపాయలు అయినా కట్టు, లేదంటే జైలుకి వెలతావు. అని అన్నాడు. కాని ఆ నేరస్థుని దగ్గర డబ్బులేదు. అయితే జడ్జిగారు తీర్పు ముగించక ముందే ఒక క్రొత్త వ్యక్తి కనబడి జడ్జిగారితో యిలా అన్నాడు. ఈ వ్యక్తి దోచేసిన బ్యాంకు నాదే. యితనికి విధించిన రుసుము నేనే కడతాను. అతడు నన్ను ఎరుగడు. కాని నేను అతనిని కరుణించాలనే నిర్ణయించుకున్నాను. కరుణకు అర్హుడు యితడు కాదు. అని నాకు తెలిసినా యిలా చెయ్యాలని అనుకుంటున్నాను. అని చెప్పి ఆ లక్ష రూపాయలు సొమ్ము కట్టేసాడు. అప్పుడు జడ్జి యిలా అన్నాడు. రుసుము చెల్లించేసాడు కాబట్టి చట్టము అతని శిక్షను రద్దుచేసింది. అతడిక నేరస్థుడు కాదు. అతడు వెళ్ళిపోవచ్చు.

ఇక్కడ కొత్తగా వచ్చి విడిపించబడటానికి సహాయం చేసిన వ్యక్తి గురించి నేరం చేసిన వాడు ఎలా భావిస్తాడు. ఇదే యేసు క్రీస్తు మీ కొరకు, నా కొరకు, చేసాడు. ఈ నేరాన్ని యీ పాపాన్ని బట్టి నీకు శిక్ష పడ్డాది. కాని నీవు తీర్చలేవు. అందుకే దేవుడే మానవుడై యేసు క్రీస్తుగా వచ్చాడు. పరిపూర్ణమైన జీవితాన్ని జీవించాడు. తరువాత తన ప్రాణం ను కల్వరి శిలువలోమీ పాపములను బట్టి అర్పించుకున్నాడు. ( పేతురు 3:18) ఆయన నీకోసం మరణించవలసిన పనిలేదు. గాని తన ప్రేమ, కనికర గుణాన్ని బట్టి మరణము కోరుకున్నాడు. దేవుని ఉగ్రత నీమీద రావలసినది, ఆయన మీద పడింది. బైబిలు యేసుని " దేవుని గొర్రెపిల్ల " అని పిలుస్తుంది. (యోహాను 1:36) ఎందుకనగా మోషే కాలంలో పాపానికి పరిహారంగా గొర్రెను వదించే వాడు.